50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. H. NL. 18. ఏడుప్రతి 50 పైసలు శుక్రవారం 2-5-1980

M. B, B. S.
B. Tech
entrance
(1st Batch From 26-5-80

Raju Tutorials
Near V. R. College
NELLORE Phone : 1843

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 18

జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649

Rtn. డి. సి. హరిబాబు

రాజా థియేటర్ దగ్గర . నెల్లూరు
దస్తావేజులు, మార్కుల జాబితాలు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.

# ఎండలు మండిపోతున్నా రాజకీయం చల్లగా ఉంది!

మా హైదరాబాదు విలేఖరి

హైదరాబాదులో ఎండలు మండిపోతున్నాయి. ఎప్పుడూ విజయవాడలో ఎండలు పెరిగేవి; హైదరాబాదులో తక్కువ వుండేది. ఈ సంవత్సరం తల్లక్రిందులైంది పరిస్థితి.

రాజధానిలో ఎండలుమండిపోతున్నాయే కాని, రాజకీయాలు అంతవేడిగాలేవు. వేడిగా లేకపోవడమేకాదు, ఇంతచల్లగా స్తబ్దుగా వుండడం ఇటీవల చూడలేదు. ఇదికూడా అరుదైన పరిస్థితే.

ఇటీవలి నెలల్లో నాయకత్వపు వదంతులు దట్టంగా వ్యాపించని రోజులేదు; చెన్నారెడ్డిగారి విశ్రమణకు మహూర్తం నిర్ణయించనిరోజులేదు; అనుకూల ప్రతికూల ప్రకటనలు వెలువడని రోజులేదు. ఈవారంలో అటువంటి ఊసే హైదరాబాదులో వినిపించలేదు, కనిపించలేదు- ఢిల్లీనుండి ఒకేఒక తెనుగు దినపత్రికలో వచ్చిన వార్తతప్ప!

ఈ నిర్మల వాతావరణానికి కారణమేమిటాఅని ఊహించలేకపోతున్నాము. చెన్నారెడ్డి వ్యతిరేకులు ప్రయత్నాలు ప్రకటనలు చేసిచేసి విసుగుచెందారా? ఢిల్లీలో వీరి కార్యకలాపాలకు అండ ఆశదొరకలేదా? మౌనంగావుండినా జరిగేది జరిగితీరుతుందనే ధీమా కారణమా? కారణం ఏదైతేనేమి, ఒక స్తబ్ధవాతావరణం అలుముకున్నట్లుంది. ఏ శాసనసభ్యుణ్ణి కదిలించినా ఏమీలేదన్నట్లు చప్పరించడమే కాని, నోరువిప్పిమాట్లాడేవారులేరు. అంతా నిరుత్సాహజనకంగావుంది అన్నారొకరు. ఆ నిరుత్సాహం ఏ విషయంలోనో అర్థం కాలేదు. రాజకీయ సంచలనం ఏమీలేకపోవడమే ఆ రాజకీయుల్ని నిరుత్సాహానికి కారణమేమో తెలియదు. మంత్రివర్గవిస్త

—కొరకు 10వ పేజీలో



## పార్టీ చీలికకు అంకురార్పణ!

లోక్‌సభ మధ్యంతర ఎన్నికలముందు ఇం. కాం. లో చేరినవెంటనే సెక్రెటరీ జనరల్ అంటూ గొప్ప హోదాలో నియమింపబడిన శ్రీ హెచ్. ఎన్. బహుగుణ తన పదవులన్నిటికి రాజీనామా ఇచ్చారు.

—కొరకు 10వ పేజీలో

## సదవకాశము

ఆంధ్రదేశంలో అవతరించిన సప్త ఋషులలో ఒకరైన,
కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా కొండంగి ఆశ్రమయోగి.

### శ్రీశ్రీశ్రీ శివసత్య బాలయోగీంద్రులు

మన నెల్లూరును విచ్చేసి పునీతం చేయబోవుచున్నారు.

ఆస్తికమహాశయులు, భక్తులు ఈమహత్తరతరుణమును
జారవిడుచుకొనక స్వామివారిని చూచి తరించండి.



తపః ప్రారంభం :
12-8-1965

తపస్సంపూర్తి :
5-9-1977

- కార్యక్రమము -

11. 12. 13 తేదులలో
ఉ. 9 గంటల నుండి మధ్యాహ్నము 1-00 వరకు —దర్శనము.
మధ్యాహ్నం 3 నుండి 7 గంటల వరకు —మంత్రోపదేశము,
మరియు ధ్యానము నొసంగుట.
సాయంత్రం 7 గంటలనుండి 9 గంటలవరకు —దర్శనము.

- స్థలం -
క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్
అచారివీధి - నెల్లూరు.

భవదీయులు
రేబాల లక్ష్మీనర్సారెడ్డి —అధ్యక్షులు
ఎమ్. రామయ్య —కార్యదర్శి
ఆహ్వాన సంఘము.

ఫోన్ : 2212

# M.B., B.S.
# B. Tech

అనుభవజ్ఞులైన కాలేజి లెక్చరర్లచే శిక్షణ.
ఎంట్రన్స్ కోచింగ్ 24-5-80 ప్రారంభం.

ప్రత్యేకతలు

1. పెద్యూలు కులములు పెద్యూలు తెగలవారికి "ఫీజు" కన్సెషన్.
2. ప్రతి విద్యార్థి విషయంలో Personal Attention.
3. తక్కువ మందిని చేర్చుకొనడం.
4. ఎక్కువ % సెలెక్షన్.
5. ఆఖరు రోజు వరకు [పరీక్ష ముందు రోజు వరకు] కోచింగ్.

ఆలస్యంచేసి జీవితంలో వెనకబడకండి

## శ్రీ వెంకటేశ్వర ఎంట్రన్స్ కోచింగ్ సెంటర్

విజయా ఫిల్లింగ్ స్టేషన్ : ఎ. బి. ఎం. హైస్కూల్ ప్రక్కన
సుబేదారుపేట - నెల్లూరు.

# 'యువతరం కదిలింది' కథ రాసింది ఎవరు?

యువనటుడు మాదాల రంగారావు నిర్మిస్తున్న 'యువతరం కదిలింది' వివాదంలో పడింది. దీని కథ కమామీషు ఏమిటో మనకు తెలియదుగానీ, కథమాత్రం రచ్చకెక్కి కూచుంది.

'యువతరం కదిలింది' కథ తానే రాసినట్లు, తొలుత పి. మధుసూదనరావును దర్శకుడుగా నియమించుకున్నట్లు; అయితే ఆయనకు కాల్‌షీట్లు కుదరక పోవడంవల్ల మరొకర్ని దర్శకుడుగా నియమించుకున్నట్లు రంగారావు చెప్తున్నాడు.

ఇదిట్లావుంటే, దర్శకుడు మధుసూదనరావు మరొక కథ చెప్తున్నాడు: 'యువతరం కదిలింది' తానూ, బొల్లిముంత శివరామకృష్ణ కలిసి రాశాంట; దర్శకుడుగా తనను తొలగించి మరొకర్ని నియమించు కున్నట్టు తనకు ముందుగా మాట మాత్రమైనా చెప్పలేదట; తనకు కాల్‌షీట్లు కుదరకపోయే ప్రశ్నే లేదట.

ఇదీకథ! 'యువతరం కదిలింది' అసలు కదలక ముందే గొడవ తప్పడం ఆశ్చర్యకరంగావుంది. మాదాల రంగారావు అభ్యుదయ భావాలు కలిగిన యువకుడు. ఆయన భావాలకు అనుగుణంగా చిత్రం తయారు కాగలదని పలువురి అభిప్రాయం. ఐతే అది లోనే హంసపాదన్నట్లు, చిత్ర నిర్మాణం యింకా ప్రారంభమైనా కాకమునుపే ఈ వివాదం తలెత్తింది.

కథకు సంబంధించిన తగాదాలేర్పడటం ఎవరికీ గౌరవప్రదంకాదు. ఇప్పటికే 'గోరింటాకు' కోర్టుకెక్కివుంది. 'గోరింటాకు' చిత్రానికి కథ రాసింది శ్రీమతి

## సినిమా

కె. రామలక్ష్మి. ఐతే ఆ కథకు తన 'ఇదేనా న్యాయం?' నవలకు చాలా పోలిక లున్నాయంటూ శ్రీమతి ముప్పాళ్ల రంగనాయకమ్మ దావావేసింది.

రామలక్ష్మి, రంగనాయకమ్మ - ఇద్దరూ ప్రసిద్ధ రచయిత్రులే. ప్రతిభా వ్యుత్పత్తుల్లో ఇద్దరూ ఒకరికొకరు తీసిపోనివారే; పైగా ఇద్దరూ సంస్కారవంతులే మరి ఒకరి కథ నొకరు 'దొంగలించ' వలసిన అవసరం ఎవరికుంటుంది; ఎందుకుంటుంది? ఇటువంటి వివాదాలు రాకుండా వుంటేనే బాగుంటుంది.

### 'మహాపురుషుడు'గా ఎన్. టి. ఆర్.

ఆదిశక్తిచిత్ర పతాకం క్రింద ఎస్. డి. రామారావు కథా నాయకుడుగా రాజేంద్ర కుమార్, రాశినేని రామారావు దర్శకత్వంలో నిర్మిస్తున్న వర్ణచిత్రానికి 'మహాపురుషుడు' అని పేరుపెట్టారు. ఈ చిత్రం షూటింగ్ ఏప్రెల్ 19 న మైదేన్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ చిత్రంలో ఎన్. టి. ఆర్. కు జంటగా జయసుధ, చెల్లెలుగా సుజాత నటిస్తున్నారు.

### రగిలే హృదయాలు

నవచిత్ర ఇంటర్నేషనల్ పతాకంక్రింద యం. మల్లికార్జునరావుదర్శకత్వంలో కృష్ణ, జయప్రద జంటగా నటిస్తున్న వర్ణచిత్రానికి 'రగిలే హృదయాలు' అని పేరుపెట్టారు.

- కొరవ 8వ పేజీలో

## ప్రశ్నోత్తరావళి

కత్తి పద్మనాభం నాగమాంబాపురం
ప్ర: మేము ఎంతో అభిమానంతో సినీ నటీనటులకు వుత్తరాలు వ్రాస్తాము. కానీ వాళ్ళుమాత్రం జవాబివ్వరు. కారణం నటులమయ్యామని గర్వమా?
జ: కావొచ్చు

మన్నెముత్తుల సుబ్బరామరెడ్డి లేబూరు
ప్ర: ఒక మేటిదర్శకుని చేతిమీదుగా చిన్నతారలతోనైనా చిత్రం విజయవంతం అవుతుంది. అదే దర్శకునికి, మేటి తారాగణం లభించినప్పుడు ఫలితం ఎంతో అద్భుతంగా వస్తుందని ఆశిస్తే నిరాశే మిగుల్తుంది. కారణం ఏమిటంటారు?
జ: చిన్నతారల చిత్రంలో 'కథ' వుంటుంది, పెద్దతారల చిత్రంలో పాత్రల 'వధ' వుంటుంది.

టి. పి. చౌదరిసారధి ఊటుకూరు
ప్ర: ఆర్. టి. సి. బస్సుల్లాగా సినిమా థియేటర్లను కూడా జాతీయం చేస్తే ఎట్లా వుంటుందంటారు?
జ: ఆర్. టి. సి. బస్సుల్లాగే వుంటాయి.

కె. రాఘవరెడ్డి నిడిగుంటపాళెం
ప్ర: "యు" సర్టిఫికేటు వున్నచిత్రాల్లో త్రికోణంగుర్తు వేసివున్న చిత్రాలన్నీ పెద్దవారు కత్తెరకు గురికానివని వ్రాసినారు. కానీ అగుర్తువున్నవి కత్తిరించినట్లు అర్థం అంటాను. తప్పు ఒప్పుకుంటారా?
జ: పొరపాటు జరిగినట్టుంది. మీరు చెప్పింది నిజమే.

యన్. రమేష్‌బాబు నాయుడుపేట
ప్ర: శ్రీదేవి, కృష్ణంరాజు అడ్రసులు తెలుపుతారా?
జ: శ్రీదేవి, 162, నార్తుఉస్మాన్‌రోడ్, టి. నగర్, మద్రాసు-17. కృష్ణంరాజు, 32. గిరిరోడ్, టి.నగర్, మద్రాసు-17.

*



నెల్లూరులో 'నెప్టా' కార్యక్రమాలలో విజేతలైన విద్యార్థి బృందానికి బహుమానమును సన్మానిస్తున్న ఎమ్మెల్యే కె. వి. సుబ్బారెడ్డి, నెప్టా సుందరరామిరెడ్డి.

# ఈ నిరుత్సాహానికి కారణమేమిటి?

## నెల్లూరులో నెప్టా

నెల్లూరులో 'నెప్టా'వారి నాటకాల తిరునాల ఏప్రిల్ 13 తేది నుండి 18 దాకా టౌనుహాల్లో జరిగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి 15 నాటికలు, ఐదు నాటకాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. నాటకల ప్రదర్శనలకేమీ లోటు లేదు, నాటకాల సంఖ్య మరి

- కొరవ 10వ పేజీలో


కొత్తది నల్లది శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో కూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం. ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షించబడినది. మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టి బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

సాంకేతిక సైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది. నిర్మాత: ఇండో నేషనల్.

